
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
28 జూన్ 2024
పేజీలు : 08



Follow :

# ట్రాక్ తప్పిన ఖా'కీచకుడు'





## ప్రేమపేరుతో బాలికపై రెండేళ్లుగా అత్యాచారం

- నగ్నవీడియోలు తీసి కానిస్టేబుల్ బెదిరింపులు
- చివరకు ఫిర్యాదుతో బండారం బట్టబయలు..అరెస్ట్

**హైదరాబాద్, జూన్ 27 (జనం సాక్షి) :** ప్రేమ పేరుతో బాలికపై అత్యాచారం చేసిన కానిస్టేబుల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. హైదరాబాద్ శివారులో నివసించే బాలికను కానిస్టేబుల్ ప్రదీప్ ప్రేమ పేరుతో లోబర్చుకొని అత్యాచారం చేశాడు. వీడియోలు తీసి బెదిరిస్తూ.. నాలుగేళ్లుగా బాలిక పై అఘాయిత్యానికి పాల్పడుతున్నాడు. గతేడాది వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోన్న ప్రదీప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని.. రిమాండ్‌కి తరలించారు.

అయితే మైనర్ అమ్మాయిలను బెదిరించి వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. వారిని వాడుకుంటున్నట్లుగా బాధితులు వాపోయారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి అమ్మాయిల ఫోన్లకు పంపిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లుగా గుర్తించారు. తనతో పడుకోకపోతే ఆ ఫోటోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తానంటూ కానిస్టేబుల్ పలువురిని బెదిరిస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మైనర్ బాలికతో గత రెండు సంవత్సరాల నుండి ఎఫైర్ ఉందని.. అయితే, ఆమె గర్భం దాల్చకుండా కీచకుడు పసరు పోసినట్లుగా గుర్తించారు. పైగా బాలిక నగ్న వీడియోలు తీసి బాలిక ఫోన్ కు కానిస్టేబుల్ పంపాడు. తాను పిలిచినపుడు తనతో గడపాలని బెదిరించడమే కాకుండా.. విడియోలు బయట పెడతానంటూ వేధించాడు. చేసేది ఏమి లేక ఆ బాలిక ఆ కానిస్టేబుల్‌కు లొంగి పోయింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా నిందితుడు ప్రదీప్ పని చేస్తున్నాడు. 2020 బ్యాచ్ కు చెందిన ప్రదీప్.. రాజేంద్రనగర్, కొంపల్లి, కూకట్ పల్లిలో పని చేశాడు. అతను పని చేసిన ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఇదే వ్యవహారం నడిపాడు. ప్రదీప్ వ్యవహారం బయటకు పొక్కడంతో పై అధికారులు సీరియస్ అయ్యారు. బుధవారం సైబరాబాద్ కమిషనర్ ను బాధితురాలి కుటుంబ సభ్యులు కలిసి ఈ విషయం చెప్పడంతో విషయం బయటికి వచ్చింది. తమను కూడా కానిస్టేబుల్ ప్రదీప్ బెదిరించినట్లుగా బాలిక కుటుంబ సభ్యులు తెలిపారు. షీ టీమ్ సహాయంతో రాజేంద్రనగర్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సేంద్రియ ఎరువును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

**నార్సింగి చైర్ పర్సన్ ఎం. నాగపూర్ణ శ్రీనివాస్**



**రాజేంద్రనగర్, జూన్ 27(జనం సాక్షి)** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టి నాగులపల్లి డంపింగ్ యార్డులో తడి పొడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారీ విధానంను కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించిన నార్సింగి చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ లో శానిటేషన్ వాహనాల తడి పొడి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుంది విధివిధానాలను శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం ను అడిగి తెలుసుకుని సేంద్రియ ఎరువు పై ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలని అలాగే డంపింగ్ యార్డ్‌లో తయారుచేసిన కంపోస్ట్ ఎరువులు మున్సిపాలిటీ ప్రజలకు మరింత ఎక్కువగా అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డంపింగ్ యార్డ్ సూపర్వైజర్లు, చందు, వినోద్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

**బ్యాలెట్ బాక్సులు తొలగించాలని కలెక్టరుకు వినతి**

మణికొండ, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీలకు సంభందించిన బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ పేరిట గత 4 సం.క్రితం భద్రపరిచిన వాటిని అక్కడి నుంచి తీయించాలని నార్సింగ్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబు, కౌన్సిలర్ ఉషారాణి లు కలిసి జిల్లా కలెక్టర్ శశాంక ను కలిసి కోరారు. ఈ విషయంపై గతంలో స్థానిక కౌన్సిలర్ ఉష రాణి బ్యాలెట్ బాక్స్ లు తీయించాలని ఆర్డీఓని, కలెక్టర్‌ని ఎలెక్షన్ కమీషనర్ కు విజ్ఞప్తి చేశారని వారు గుర్తు చేయగా , ఈ విషయం ఫ్లస్ స్పందించిన కలెక్టర్ వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రతి పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ శశాంక**



**ఇబ్రహీంపట్నం, జూన్ 27(జనం సాక్షి)** రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ శశాంక స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ, పాఠశాలల మర్మమతులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ, పట్టణ, మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఒక జత యూనిఫామ్స్ అందించడం జరిగిందని, రెండో జత యూనిఫామ్స్ త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని పిడి డీఆర్డీఏను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులైన తాగునీరు సౌకర్యం, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, తరగతి గదులలో చేపట్టవలసిన మరమ్మతులు, విద్యార్థులు ఆడుకునే ఆట స్థలములలో కావలసిన వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో వసతులు చేపట్టడానికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేస్తూ పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్లకు, జిల్లా విద్యాశాఖ అధికారికి, ఎంఈఓలకు, సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ఈఈ పిఆర్ ఇంజనీర్ అధికారులు, ఎంఈఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లర్‌లతో కూడిన పై ఓవర్లు మాత్రమే నిర్మించాలి

**కార్పొరేటర్ కల్లెం నవ జీవన్ రెడ్డి**



3

## నగరంలో పలుచోట్ల భారీ వర్షం

**హైదరాబాద్ :** నగరంలోని పలు చోట్ల గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతినగర్, బోరబండ, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, మైత్రీవనం, అమీర్‌పేట, పంజాగుట్ట, రామంతాపూర్, ఉప్పల్, దిల్‌షుక్‌నగర్, ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్

ఇబ్రహీంపట్నం, జూన్ 27 (జనం సాక్షి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించి వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.గురువారం యాచారం మండలం మంథన్ గౌరెల్లి గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) అధ్వర్యంలో యువజన సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే కార్యక్రమానికి హజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఎన్నికల హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు అన్నింటికి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలను చేపట్టాలన్నారు.ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నాలుగువేల రూపాయలు ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేయడంతో తీవ్రమైన ఇబ్బందులుపడ్డారు .కాబట్టి నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా నిరుద్యోగ యువతకు పారదర్శకంగా



ఉద్యోగాల నియమకాలు చేపట్టాలన్నారు.గ్రూప్స్ పోస్టులను పెంచి భర్తీ చేయలన్నారు.అదేవిధంగా గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వలేదని,ఉద్యోగ నియామక పత్రాలు అందుకొని దాదాపు నాలుగునెలలు గడుస్తున్నా వారికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా యువత సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నామని సమస్యల పరిష్కారానికై డివైఎఫ్ఐ అధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్,జిల్లా ఉపాధ్యక్షుడు అలంపల్లి జంగయ్య, చందు నాయక్, వినోద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌పై దాడిని ఖండించిన రవాణా శాఖ ఉద్యోగస్తులు

**రాజేంద్రనగర్, జూన్ 25 (జనం సాక్షి) :** హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ రమేష్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన రవాణా శాఖ ఉద్యోగులు గురువారం జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ రమేష్ చాంబర్ లోకి చొరబడి రమేష్‌పై భౌతిక డాడి చేసిన ఆటో రిక్షా యూనియన్ నాయకుడు అమానుల్లా ఖాన్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దాడికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్యాలయాల రవాణా శాఖ సిబ్బంది పెన్‌డౌన్ నిర్వహిస్తున్నామని రవాణా శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు రవీంద్ర కుమార్, చంద్ర శేఖర్ గౌడ్, శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ, అరుణేంద్ర ప్రసాద్, ఎంజులా రెడ్డి, శ్రీనివాస్ తదితరులు తెలిపారు.

# అక్షరాలు వ్రాసే చేతులతో బెంచీల మోతం




**తాండూరు జూన్ 27(జనంసాక్షి) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులుతో బెంచిలీ లు మోపియడం పట్లపలువురు విమర్శించారు.గురువారం తాండూరు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినిలతో పాత భవనంలో ఉన్న కుర్చీలను కొత్త భవనంలోకి మోసుకెల్లారు.ఈ సంఘటన పైవెంటనే కళాశాల ప్రిన్సిపాల్ వివరనకోరగా ఒక్క అటెండర్ ఉండడం పట్ల, అలా చేయాల్సి వచ్చిందని ప్రిన్సిపాల్ చెపుకోవచ్చారు. విద్యార్థులతో అలచేయడం సరికాదని ప్రిన్సిపాల్ కు ఫోన్ మాట్లాడిన దత్తాత్రేయ మీడియాతో మాట్లాడుతూ .అందరు కష్టపడి చదువుకోవాలని అంటుంటారు. కాని తాండూరు ప్రభుత్వ కాలేజీలో చదువుకోవాలంటే కష్టాలు పడాల్సిందే అనేలా పరిస్థితి తయారైందన్నారు .నిబంధనలకు విరుద్దంగా కాలేజీ అమ్మాయిలతో బేంచీలను మోయించడం చర్చనీయాంశమైంది. చదువుకునేందుకు వచ్చిన విద్యార్థులతో పనులు చేయించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే విద్యార్థులు తమంతటా తామే బేంచీలు ఏర్పాటు చేసుకుంటామని చెప్పినట్లు ప్రిన్సిపల్ చెప్పడం గమనార్హం. దీనిపైన పై అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకేలతామని హెచ్చరించారు.

# మేకవనంపల్లి సహకార సంఘానికి ఉత్తమ అవార్డు

- జిల్లా స్థాయిలో అభినందనలు వెల్లువ
- రుణాల వసూళ్లలో జిల్లాలోనే, రైతులకు సకాలంలో రుణాలు అందించడం లోనూ అగ్రస్థానమే



**మోమిన్ పెట్ జూన్ 27 (జనం సాక్షి) :** రైతులకు ఎప్ప టికప్పుడు పంట రుణాలు, వ్యవసాయ ఆధారిత రుణాలు అందజేస్తూ.. ఇచ్చిన రుణాలను ఎప్పటికప్పుడు రైతుల నుంచి వసూలు చేయడంలో జిల్లాలోనే మేకవనంపల్లి సహకారసంఘం అగ్రభాగాన నిలిచింది. దీంతో బుధవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డిసిసిబి వారి మహాజన సభలో మేకవనంపల్లి సంఘమునకులిబెస్ట్ రికవరీ సొసైటీగాలి ఎంపిక చేసి సంఘ అధ్యక్షులు పట్లొల్ల అంజిరెడ్డి సెక్రెటరీ బాలకృష్ణ నగరంలోని కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయంలో అధ్యక్షులు కొత్త కురుమ సత్తయ్య గారి చేతులమీదుగా సన్మానం చేసి, శిల్డ్ అందజేశారు. మేకవనంపల్లి ప్రాంతంలోని రైతులకు ఉత్తమ సేవలం దిస్తున్న సొసైటీకి ఉత్తమ అవార్డు రావడం ఎంతో గర్వకారణమని పాలకవర్గం, సిబ్బంది తో పాటు పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీనికై సహకరించిన సంఘ సభ్యులకు, పాలకవర్గానికి, సంఘ ఉద్యోగులకు అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.

# తై బజార్ వేలం పాట



**మర్పల్లి జూన్ 27 (జనంసాక్షి)** మర్పల్లి మండల కేంద్రంలో ఈ శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో తైబజార్ వేలం పాట నిర్వహించనున్నారు. ఈ వేలం పాటలో ఆసక్తి ఉన్నవారు. 2000/- రూపాయల నగదును చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇలా నమోదు చేసుకున్న వారు మాత్రమే తైబజార్ వేలంపాటలో పాల్గొనేందుకు వీలుంటుందని మర్పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 27 (జనం సాక్షి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ కృష్ణారావు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పెండింగ్ , అభివృద్ధి పనులపై చర్చించారు. ముఖ్యంగా వర్షాకాలం దృష్ట్యా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ లో అటెండర్ లకు యూనిఫామ్ లను మేయర్ నీలా గోపాల్ రెడ్డి, కమిషనర్ రామకృష్ణారావు ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యాయత్నం ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి : మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్



**శంషాబాద్, జూన్ 27 (జనంసాక్షి)** తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం శంషాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతు అతని కుటుంబ సభ్యులతో వచ్చి ఆత్మహత్యాయత్నం చేయడానికి ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ఒక రైతు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేస్తుంటే తహసిల్దార్ బయటకు వచ్చి ఆ రైతు కుటుంబానికి భరోసా కల్పించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు . ఒకవేళ ఆ రైతు నిప్పంటించుకొని ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి దిక్కు ఎవరని ప్రశ్నించారు. నిన్న శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద శంకరాపురం గ్రామానికి చెందిన చెన్నకేశి కమలమ్మ- లక్ష్మయ్య దంపతులకు సంబంధించి ఘాన్సీమియా గూడ రెవెన్యూలో ఉన్న భూమి ధరణి రికార్డుల నుంచి తొలగించారని ఆ భూమిని తిరిగి ధరణిలో చేర్చాలని నిరసన తెలిపారని ఈ విషయంలో తహసిల్దార్ స్పందించకపోవడం వల్ల సమస్య వచ్చిందని మిస్సింగ్ నెంబర్ కోసం సంబంధిత అధికారుల చుట్టూ తొమ్మిది నెలలుగా తిరుగుతున్నా, తహసీల్దార్ ఈ విషయాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, కోట్ల రూపాయల విలువైన భూములు తమకు దక్కవేమో నన్న ఆవేదన తో అతను అతని కుటుంబ సభ్యులు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆత్మహత్య ప్రయత్నం బాధాకరమన్నారు. మిస్సింగ్ భూమి ధరణిలో చేర్చాలని పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న కుటుంబానికి అసలు విషయాన్ని చెప్పి వాళ్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత తహసిల్దార్‌కు లేదా ఆ పని అధికారి ఎందుకు చేయలేకపోయారాని ప్రశ్నించారు. మండల మేజిస్ట్రేట్ విధులు నిర్వహిస్తున్న ఆమె శంషాబాద్‌కు వచ్చినప్పటి నుంచి అనేక ఆరోపణలు వస్తున్నాయన్నారు. రైతు ఆత్మహత్యాయత్నాన్ని చిన్న విషయంగా పరిగణించకుండా జిల్లా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. దానికి బాధిత కుటుంబానికి అన్యాయం జరిగితే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ జూన్ 27 (జనం సాక్షి) :** జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కన్వీనర్ ఎస్ మల్లారెడ్డి హాజరై వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ హిందూ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీ యమన్నారు. ఈ కార్యక్రమంలో గాజులరా మారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఆరికల సుధా, బిజెపి సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, కూర పరుశురాం ,సాయినాథ్, పరీశ వేణు, పులి బలరాం, వసుంధర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) నీ సంస్థాగతంగా నిర్మించండి

- ప్రజా ఉద్యమాలకు విద్యార్థి సంఘమే కీలకం.
- జూలై 7న వరంగల్ వేదికగా జరగనున్న దండోరా 30సం"రాల ఆత్మగౌరవ కవాతుకు మాదిగ విద్యార్తులను నిరుద్యోగులను అధికసంఖ్యలో తరలించాలి.
- ఎం ఎస్ ఎఫ్ తాండూర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ



తాండూరు జూన్ 27(జనంసాక్షి) తాండూర్ పట్టణంలో ఎం ఎస్ ఎఫ్ తాండూర్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ హాజరై మాట్లాడుతూమాదిగ దండోరా ఉద్యమం మాదిగల మరియు ఉప కులాల హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం సమాన అవకాశాల కోసం ప్రారంభమైన ఉద్యమం. కానీ అంతకు మించి ప్రజలకు ఎవరికి ఎక్కడ అన్యాయం జరిగినా వారి పక్షాన నిలబడే మానవీయ ఉద్యమంగా పేరుగాంచిన దండోరా ఉద్యమాన్ని మనం చూసి గర్వపడాలని అన్నారు. ఎన్నో మానవీయ ఉద్యమలు చేసి విజయాలు సాధించి ప్రజలకు ఫలాలకు అందించిన దండోరా ఉద్యమం (1994 నుంచి 2024) జూలై 7నాటికి ఎమ్మార్పీఎస్ ఉద్యమం స్థాపించి 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ వేదికగా నిర్వహించబోయే మాదిగ దండోరా 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మగౌరకవాతు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లక్షలాది మందితో నిర్వహించ బోయే ఈ కవాతుకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా, తాండూర్ నియోజకవర్గ పరిధిలోని ఎంఎస్ఎఫ్ నాయకత్వం క్రియాశీలకంగా పనిచేసి వరంగల్ కు మాదిగ విద్యార్థులను మరియు నిరుద్యోగులను అధిక సంఖ్యలో తరలించడానికి కీలక భూమిక పోషించాలని అదేవిధంగా ఎం ఎస్ ఎఫ్ సంస్థకతంగా నిర్మాణం చేసుకోవాలని విద్యార్థి నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా కో కన్వీనర్ అజయ్ మాదిగ , పెద్దేముల్ మండల కన్వీనర్ ఉమాశంకర్ మాదిగ, బషీరాబాద్ మండల కన్వీనర్ రామ్ మాదిగ, యాలాల్ మండల కన్వీనర్ నవీన్ మాదిగ, తాండూర్ మండల కన్వీనర్ పరుశురాం మాదిగ, టౌన్ ఇంఛార్జి శ్రీకాంత్ మాదిగ, నాయకులు నజీర్, వెంకట్ మాదిగ పాల్గొన్నారు.

## వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ జూన్ 27 (జనం సాక్షి)**
కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గురువారం కొంపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హెచ్ఎండిఏ, జలమండలి, అటవీ, రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ శాఖ తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై శాఖల వారీగా అధికారులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు చేపట్టిన బాచుపల్లి ఫ్లైఓవర్ పనులను త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాచుపల్లి నుండి మల్లంపేట వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను, గండి మైసమ్మ చౌరస్తా నుండి బహదూర్ పల్లి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, ట్రాన్స్ఫార్మర్ల షిఫ్టింగ్, కరెంటు పోల్స్ షిఫ్టింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మియాపూర్ నుండి గండి మైసమ్మ వరకు, కొంపల్లి నుండి బహదూర్ పల్లి కొరకు చేపట్టిన రోడ్డు పనులపై



అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ శాఖ అనుమతులను తీసుకొని వెంటనే రోడ్డు విస్తీర్ణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ, కొంపల్లి కమిషనర్ శ్రీహరి, ఎమ్మార్వో మతిన్, హెచ్ఎండిఏ అధికారులు యూసఫ్ హుస్సేన్, అప్పారావు, హరికృష్ణ, వేణుగోపాలరావు, రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళలను ఆదరిద్దాం - చేనేతలను ప్రోత్సహిద్దాం






**చేనేత హస్తకళా నిర్వాకులు శ్రావణ్ చౌదరి.**

**తాండూరు జూన్ 27(జనంసాక్షి) :** చేనేత హస్తకలను ఆదరించి ప్రోత్సహించాలని హస్తకళా నిర్వాహకులు శ్రావణ్ చౌదరి పేర్కొన్నారు. చేనేత, హస్తకళా మేళా అఖిల భారత హస్తకళా, చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకాలు తాండూరు పట్టణం విజ్ఞాన పూరి కాలనీలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో 22 జూన్ 2024 నుండి 07 జులై 2024 కొనసాగుతున్నట్లు తెలిపారు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు చేనేత ఆస్తకాల అమ్మకాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు రోజులుగా తాండూర్ పట్టణంలో చేనేత హస్తకళకు ప్రజలనుంచి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.
చేనేత హస్తకళా అమ్మకాలలో హస్తకళలు, కొండపల్లి బొమ్మలు ,పోచంపల్లి బెడ్ షీట్స్, టాప్స్ కళంకారి,డ్రస్ మెటీరియల్స్ మరియు శారీస్,ఖాదీ వస్త్రములు,మంగళగిరి చేనేతలు,శారీస్ పై 10శాతం డిస్కౌంట్ ఉందన్నారు. అదేవిధంగా ఏటికొప్పాక బొమ్మలు, హైదరాబాద్ మంచి ముత్యాలు 1గ్రాం జ్యూయలరీ ,వరంగల్ టవల్స్, లుంగీలు, ఇమిటేషన్ జ్యూయలరీ,బెంగాలీ కాటన్ చీరలు, లెదర్ బ్యాగ్లు, జ్యూట్ బ్యాగులు,హైదరాబాద్ బంజరారా ఉత్పత్తులు డ్రై ఫ్రూట్స్, తినుబండారాలు షహరాన్పూర్ ఉడెన్ లాకర్ వేర్' జైపూర్ బ్యాంగిల్స్,గద్వాల్, చీరాలు డ్రస్ మెటీరియల్స్,హర్యాణా బెడ్ సిట్ కాటన్ రూ.500/-శారీస్3 గృహ ఉపకరణ వస్తువులు ఎన్నో మరెన్నో.జైపూర్ టాప్స్ మరియు లెగ్గిన్స్ కళాకారులచే నేరుగా అమ్మకాలు కోనసాగిస్తున్నారు.నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పంట నమోదును పరిశీలించిన ఎడిఎ శంకర్ రాథోడ్

**కొడంగల్ జూన్ 27(జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం రుద్రారం గ్రామములో పంటనమోదును వ్యవసాయ సంచాలకులు శంకర్ రాథోడ్,ఏఈవో లతో కలిసి గురువారం రోజు కంది పొలంను పరిశీలించిన్నారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ వనకాలం పంటలను ప్రతి రైతు నామోదు చేసుకోవాలని వివిధ పంటలను సాగు చేసుకునేందుకు సమయం దాటిపోలేదని,రైతులు ఆందోళన చెందనవసరం లేదని చూసించారు. కార్యక్రమములో ఎడిఎ శకర్ రాథోడ్,ఏఈవో వసీం,రైతులు పాల్గొన్నారు.



## శ్రీ సర్వసౌబాగ్య దేవీ త్రయ గీత్జ్ఞా న యగ్నంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

**మహేశ్వరం, జూన్ 27 (జనం సాక్షి) :** ఈరోజు నాదర్గుల్ లో కటికరెడ్ఢి శ్రీరాంరెడ్డి గారి స్వగృహం లో శ్రీ సర్వసౌబాగ్య దేవీ త్రయ గీత్జ్ఞా న యగ్నం నికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ,



అనంతరం చల్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ శ్రీ సర్వసౌబాగ్య దేవీ త్రయ గీత్జ్ఞా న యగ్నం నికి విచ్చేసిన నాదర్గుల్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ ఒక్క భగవంతుని దర్శించుకున్నారు

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదం చేయండి



**కొడంగల్ జూన్27(జనం సాక్షి):** కొడంగల్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో వికారాబాద్ జిల్లా,దోమ మండలం, బ్రాహ్మణపల్లిలో ఈనెల 30వ తేదిన ఆదివారం రోజు ఉదయం 11 గంటలకు ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని విడుదల చేసిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యు. రమేష్ బాబు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మందారం వెంకటయ్య,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ శ్రీనివాస్,అడ్వకేట్ గోపాల్, అంబేద్కర్ సంఘం నాయకులు జగన్ చేతుల మీదుగా విడుదల చేసిన తర్వాత వీరు ఇరువురు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో ఉన్న అంబేద్కర్ వాదులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, బుద్ధి జీవులు, మేధావులు, యువజన సంఘా ప్రతినిధులు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఆర్ఎస్యు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు చంద్ర కిరణ్ఏకగ్రీవంగా ఎన్నిక

**కొడంగల్ జూన్27(జనం సాక్షి):** రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర




అధ్యక్షులు భీమరాజు ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో జిల్లా వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా చంద్ర కిరణ్, ఉపాధ్యక్షులుగా బుట్ట అశోక్ నియమించడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కిరణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు ఆర్ఎస్ యు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థుల సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తామని విద్యార్థులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ముందుండి విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం లో తమ వంతు పాత్ర నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్, శివ, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

## పిల్లర్లతో కూడిన ఫ్లై ఓవర్లు మాత్రమే నిర్మించాలి

### కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

**ఎల్బీనగర్, జూన్ 27 జనం సాక్షి :** నేషనల్ హైవే అభివృద్ధి పనుల్లో భాగంగా ఆర్అండ్బి శాఖ వారు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అండర్ పాస్ లు నిర్మిస్తున్నారని, భారతీయ జనతా పార్టీ హయత్ నగర్ మన్సూరాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవ జీవన్రెడ్డి కొప్పుల నర్సింహా రెడ్డి బీజేపీ నాయకులతో కలసి పనామ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆర్అండ్బి శాఖ అధికారులు కనీసం స్థానికంగా ఉండే ప్రజల గురించి ఆలోచించకుండా పనామ మరియు హయత్ నగర్లో అండర్ పాస్ నిర్మాణం చేపడుతున్నార ని. అండర్ పాస్ లు నిర్మించడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉండే కమర్షియల్ షాప్స్ వారికి వ్యాపారం తగ్గిపోతుందని వారి జీవన ఆధారమే కోల్పోయే ప్రమాదం ఉందని, అంతే కాకుండా ఆ పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రజలకు కూడా యూటర్న్ లా సమస్యలు ఏర్పడతా యని వారు తెలిపారు. గత రెండు రోజుల ముందు భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి అండర్ పాస్ నిర్మాణాలు వెంటనే నిలిపి వేసి పిల్లర్ లతో కూడిన ఫ్లైఓవర్ నిర్మించాలని నిరసన వ్యక్తం చేసినప్పటికీ అండర్ పాస్ నిర్మాణల పనులు కొనసాగడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యొక్క విషయాన్ని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ దృష్టికి కూడా తీసుకెళ్లామని ఎట్టి పరిస్థితిలోనూ ప్రజలకు ఇబ్బంది కలిగించే అండర్ పాస్ లా నిర్మాణాలను అడ్డుకుంటామని వారు తెలిపారు.. ఈ యొక్క కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , ఎల్. బి. నగర్ కన్వీనర్ కొత్త రవీందర్ జిల్లా నాయకులు విజయ్ కుమార్ ప్రభాకర్ , పారంద మహేష్ పాల్గొన్నారు

# నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి : నర్సుల డిమాండ్



తెలంగాణ ప్రభుత్వ నర్సస్ అసోసియేషన్ ఆడ్ – హాక్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆడ్– హాక్ కమిటీ తీసుకున్న నిర్ణయాలు.. దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి. 317 జీవో పై త్వరగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి..బాధిత నర్సింగ్ ఆఫీసర్స్ న్యాయం చేయాలి. సాధారణ బాధలిలు పారదర్శకంగా జరిగే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ప్రమోషన్ కోసం సీనియారిటీ లిస్ట్ త్వరగా ప్రకటించి వీలైనంత త్వరగా ప్రమోషన్ కల్పించాలి. సీనియారిటీ లిస్ట్ ను ఆన్లైన్ లో పెట్టాలి – ప్రతి జిల్లాకు ఒక డిస్ట్రిక్ నర్సింగ్ ఆఫీసర్స్ పోస్టును క్రియేట్ చేయాలి – ఏడీ నర్సింగ్, డీడీ నర్సింగ్ పోస్టులను బలోపేతం చేసి ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చెయ్యాలి. పెరిగిన బోధన వైద్యశాలలో మరియు టీవీవీపిలో క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలి బోధన వైద్యశాలలో పెరిగిన పడకల సంఖ్య ఆధారంగా నర్సింగ్ ఆఫీసర్స్ పోస్టులను పెంచాలి. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ పోస్టులను పెంచాలి డిప్యూటీ నర్సింగ్ సుప్రీండెంట్ పోస్టులను పెంచాలి చీఫ్ నర్సింగ్ ఆఫీసర్స్ పోస్టులను పెంచాలి. గురుకులలో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్స్ సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలి సీపీయస్ విధానం రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలి. 2021 లో ప్రభుత్వ ఉద్యోగులుగా చేరి నర్సింగ్ ఆఫీసర్స్ కి మూడు సంవత్సరాలు గడిచినా నేటికీ రేగ్యులైజేషన్ ప్రక్రియ పూర్తి కాలేదు. ప్రభుత్వం తగు ఉత్తర్వులను జారీచేసి త్వరగా సదరు ఉద్యోగులను రెగ్యులైజేషన్ చెయ్యాలి. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా చేరిన నర్సింగ్ ఆఫీసర్స్ హెల్త్ కార్డులు జారీ చెయ్యాలి కొత్తగా అపాయింట్ అయినా నర్సింగ్ ఆఫీసర్స్ ఇంక జీతాలు రాని వారికి జీతాలు త్వరగా వచ్చేవిధంగా ప్రభుత్వం తగు ఉత్తర్వులు జారీచేయాలి. ప్రభుత్వ నర్సింగ్ కలశాలలో బోధన కోసం డిప్యూటేషన్ లో సిబ్బందిని నియమిస్తున్నారు. అలా కాకుండా సీనియారిటీ , రోస్టర్ పాయింట్ ఆధారంగా ప్రమోషన్ విధానంలో నర్సింగ్ కలశాలలో బోధన సిబ్బందిని నియమించాలి. ఇన్ సర్వీస్ ఎడ్యుకేషన్ లో లింగ భేదం తీసివేయాలి అబ్బాయిలకు కూడా హైయర్ ఎడ్యుకేషన్ కు అవకాశాలు కల్పించాలి. రాష్ట్రంలో ప్రభుత్వ నర్సింగ్ కలశాల లో ఎంఎస్సీ నర్సింగ్ సీట్లను పెంచాలి. రాష్ట్రంలో కొన్ని చోట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా మార్చడం వలన సదరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు వైద్య విధాన పరిషత్ అధీనంలో ఉన్నాయి అక్కడ పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో ఉన్న నర్సింగ్ సిబ్బంది కావున వారిని తిరిగి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో తీసుకురావాలి. నర్సింగ్ కౌన్సిల్ ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించాలి. ఈ సమావేశంలో అసోసియేషన్ల గౌరవ అధ్యక్షురాలు సుజావతి గారు అధ్యక్షురాలు జయమ్మ,ప్రధాన కార్యదర్శి మరియమ్మ, వైస్ ప్రెసిడెంట్ అది లక్ష్మి గారు మరియు లలితా గారు జాయింట్ సెక్రటరీ లక్ష్మణ్ రుదావత్, కోశాదికారి క్రిష్ణ మరియు నర్సింగ్ ఆఫీసర్ సోమేష్ నర్సింగ్ ఆఫీసర్ పాండు, నర్సింగ్ ఆఫీసర్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

- గురుకులాల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి
- ప్రభుత్వం వెంటనే సర్క్యులర్ జారీ చేయాలి
- విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, జూన్ 27 (జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బి. రాజశేఖర్, కార్యదర్శులు బి. జగదీశ్వర్,గంద్ర నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, ఎం.రమేష్ తదితరులు గురువారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ను కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది.. క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, ఒక రకంగా అటు ప్రభుత్వంతో ప్రజలతో ఉంటూ సర్వీసు చేస్తున్న వారి జాబితాలో జర్నలిస్టులు ప్రధానంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ జీతాలు ఉండటంతో ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఫెడరేషన్ నేతలు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యను అందిస్తోందని, అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తి వారు కోరారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం తరపున తమవంతు సహకారం అందించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని సంఘం నాయకులు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. గురుకుల విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా ద్వారా సీట్లు కేటాయించాలని కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

# బీజేపీ ఎంపీల ఇళ్ల ముట్టడి కార్యక్రమం




**హైదరాబాద్ (జనంసాక్షి) :** నీట్ పరీక్ష సమస్యపై దేశ ప్రధాని నరేంద్రమోడీ నిర్లక్ష్యపు వైఖరిని, నీట్ విద్యార్థుల సమస్యలపై ఇప్పటివరకు మాట్లాడని తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్లమెంట్ ఎంపీల తీరును నిరసిస్తూ యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు బీజేపీ ఎంపీల ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. హిమాయత్ నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం జరిగింది.ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్ ను బల్మూరి వెంకట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన నేతలు మాట్లాడుతూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీ ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని పెద్దఎత్తున నీట్ బాధిత విద్యార్థులను సమీకరించి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు పై చిత్తశుద్ధి లేని కేంద్ర ప్రభుత్వం నశించాలని వారు అన్నారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ హయాంలోనే టెస్టింగ్ ఏజెన్సీ లు పరీక్ష నిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందారని, వాటి మూలంగానే విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నఅర్థకం లో పడ్డాయన్నారు. నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పుతూ మరల పరీక్షను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రేపు ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ కు నీట్ సమస్య పరిష్కారం కోరుతూ అపాయింట్మెంట్ కోరనున్నామని, వారు సానుకూలంగా స్పందించి ప్రతినిధి బృందం ను ఆహ్వానిస్తారని వేచి చూస్తామన్నారు.



**జూన్ 26న ఆకుల జయశ్రీ (దుర్గమ్మ) (అమ్మవారి ఉపాసకురాలు) తన పుట్టినరోజు సందర్భంగా దుర్గా ఎల్లమ్మ తల్లులకు వడి బియ్యం సమర్పించారు. అలాగే అనాథ శరణాలయంలో పిల్లలకి భోజన సదుపాయాలు కల్పించారు.**

హైదరాబాద్ (జనంసాక్షి)

# పార్క్ స్థలాన్ని కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి

**కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన సత్యనగర్ కాలనీవాసులు**



**మేడ్చల్ (జనంసాక్షి) :** మేడ్చల్ పట్టణ పరిధి సత్యనగర్ కాలనీలో పార్కు స్థలం కబ్జాకు గురైందని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి కాలనీవాసులు, సత్యానగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. 2000 గజాల తమ లేఅవుట్లో ఉన్న పార్కు స్థలాన్ని కొందరు రియాల్టర్లు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. మేడ్చల్ పట్టణంలో పార్కు స్థలాలను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని కాలనీవాసులు సత్యానగర్ కాలనీ ప్రెసిడెంట్ హరి సదరు రియల్టర్లను హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని పార్కు స్థలానికి సంబంధించిన సర్వే కూడా చేపడతామని చెప్పినట్లు కాలనీవాసులు తెలిపారు. మేడ్చల్ పట్టణంలో పార్కు స్థలాలను కబ్జా కాకుండా కాపాడుకుందామని కాలనీవాసులు నినాదాలు చేశారు.

# బిగ్ బాస్ ఓటీటీ త్రీలో తెలుగు కుర్రాడు సాయి కేతన్ రావు



**హైదరాబాద్, జూన్ 27 (జనంసాక్షి) :** ‘బిగ్ బాస్’ ఈ షో ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది. భాషతో సంబంధం లేదు. ఏ భాషలోనైనా సూపర్ హిట్టే. అయితే, బిగ్ బాస్ ఓటీటీ త్రీ ఇప్పుడు హిందీలో వస్తుంది. ఈ షోను అనిల్ కపూర్ హోస్ట్ చేస్తున్నారు. ఈ షోలోకి తెలుగు కుర్రాడు సాయి కేతన్ రావు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. అభిమానులను, వీక్షకులను ఉర్రూతలూగిస్తూ అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను అబ్బురపరిచారు. ఇది జియో సినిమాలో ప్రసారం అవుతుంది. అయితే, స్టార్ ప్లస్‌లో ‘మెహందీ హై రచ్నే వాలీ’, పాపులర్ సిరీస్ ‘ఇమ్లీ’ వంటి టెలివిజన్ డ్రామాలలో తన అద్భుతమైన నటనను ప్రదర్శించారు.

# ఆషాఢ మాసం బోనాల జాతరపై సమీక్ష



**హైదరాబాద్ (జనంసాక్షి) :** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆషాఢ మాసం బోనాల జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. బోనాల జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, పోలీస్, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బి, వాటర్ వర్క్స్, విద్యుత్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ‘మంథన్’ విద్యార్థుల ఔదార్యం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ‘మంథన్’ విద్యార్థులు ఔదార్యం ప్రదర్శించారు. ఒక వైపు విద్యనభ్యసిస్తూ.. ఇంకోవైపు సేవా భావంతో అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని గౌలిదొడ్డిలోని కేశవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రాజెక్ట్ ప్రజ్ఞా పేరుతో విద్యా వ్యాప్తి కార్యక్రమం చేపట్టారు. కేంబ్రిడ్జ్ బోర్డులోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు పది మంది, ఉపాధ్యాయులు ఐదుగురు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, సైన్స్, గణితం, శారీరక విద్య (పీఈ) బోధనపై దృష్టి సారించారు.